VISALAANDHRA, VIJAYAWADA. Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

706401

సంపుటి 15 సంచిక 92] విజయవాడ • 4-7-1965 ఆదివారం [8 పేజీలు 13 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 : 00
మూడు మాసాలు	7 75	8 : 50
ఒక మాసం	2 : 65	2 : 90

సచివాలయం ముందు కేరళ ఉద్యోగుల బైఠాయింపు

తిరువనంతపురం, జూలై 3

కేరళ విద్యుచ్ఛక్తి ఉద్యోగుల ప్రతినిధులు 200 మందికి పైగా రాష్ట్ర సచివాలయంముందు ఈ రోజున బైఠాయింపు ప్రదర్శన జరిపారు. పర్మినెంట్ పరిస్థితుల్ని కాగుపర్చాలని, వేతనాలను పెంచాలని వీరు కోరుతున్నారు.

వేగఖపట్నంలో 5వ ఉక్కు కర్మాగారం

ఆంగ్లో అమెరికన్ నిపుణుల సంఘం నివేదికలో స్పష్ట ప్రకటన

ఈ కర్మాగారానికి మొదట్లో 15 లక్షల టన్నుల ఉత్పాదకశక్తి ఉండగలదని వెల్లడి

న్యూఢిల్లీ జూలై 3

అయిదో ఉక్కు కర్మాగార స్థాపనకు విశాఖపట్నమే అన్నివిధాలా అనువైన స్థలమని ఆంగ్లో అమెరికన్ కన్సార్టియం తన నివేదికలో సూచించింది. ఈ నివేదిక అంశాలు అధికార పూర్వకంగా నేడు వెల్లడైనాయి.

ఈ కన్సార్టియం తన నివేదికను జూన్ 25 న ప్రభుత్వానికి సమర్పించింది.

సముద్ర రేవు ప్రాంతాలలో విశాఖపట్నం ఉత్తమమైనదనీ, లోతట్టు ప్రాంతాలలో హాస్పేట ఉత్తమమైనదనీ తెలియజేసి, నిపుణుల సంఘం. తీర ప్రాంతాలలో ఫ్యాక్టరీ స్థాపనే శ్రేష్ఠమని తన అభిప్రాయాన్ని స్పష్టం జేసింది.

ఈ కర్మాగారం ఉత్పాదక శక్తి ప్రారంభంలో 15 లక్షల టన్నులు. క్రమంగా ఈ శక్తి 40 లక్షల టన్నులకు పెరుగుతుంది.

రాష్ట్ర సచివాలయం ముందు కార్మిక ప్రదర్శన

జూలై 9 న జరపాలని నిర్ణయం

హైదరాబాద్, జూలై 3

రాష్ట్ర ప్రభుత్వశాఖలు, సంస్థల అఖిలభారత ఫెడరేషన్ కింద పనిచేస్తున్న సంస్థలలో పనిచేసే కార్మిక యూనియన్ల కార్యాచరణకమిటీ నేడిక్కడ సమావేశమై తాత్కాలిక కరువుభత్యం విషయమై ప్రభుత్వవిధానానికి నిరసనగా జూలై 9 న సచివాలయంముందు ప్రదర్శన జరపాలని నిర్ణయించింది.

విద్యుత్కార్మిక కార్మికసంఘం కార్యాలయంలో జరిగిన ఈసమావేశానికి శ్రీ మక్దూం మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

తాత్కాలిక కరువుభత్యం పెంచమని ప్రభుత్వంచేసిన నిర్ణయాన్నిగురించి, ఆదివందల్వంలో మద్రాసు ప్రభుత్వం తన ఉద్యోగులకు కేంద్రంతోపాటు డి. ఎ. పెంచిన సంగతివిగురించి డాక్టర్ రాజ్‌బహదూర్‌గౌడ్ సమావేశంలో వివరించారు.

ప్రభుత్వ నిర్ణయంవల్ల తమ తీవ్రఆగ్రహం ఉన్నదని వ్యక్తంచేస్తూ కార్యావరణ కమిటీ తీర్మానం ఆమోదించింది.

మద్రాసు ప్రభుత్వంలోపాటు కరువుభత్యం పెంచి దానిని 1964 అక్టోబరు నుండి లెక్కగట్టి చెల్లించాలని, నగరంలోని ఉద్యోగులకు క్షేత్ర ఉద్యోగులలోనూ కంపెన్సేటరీ అలౌవెన్స్ ఇవ్వాలని, ఆర్. టి. సి. పవర్సు, విద్యుత్ శాఖలలో పనిజేస్తూ తాలూకా, జిల్లా పట్టణాలలో వుండేవారికి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులంతా పాటు కంపెన్సేటరీ అలౌవెన్సు ఇవ్వాలని, పే కమిషన్ మధ్యంతర సిఫారసులను ప్రకటించాలని కమిటీ డిమాండ్ చేసింది.

కమిషన్‌లో ఉద్యోగుల ప్రతినిధులకు స్థానం యివ్వాలని కోరింది.

కాల్పుల విరమణ ఒప్పందంపై శ్రీ డాంగే వ్యాఖ్య

జామ్‌నగర్, జూలై 2

కాల్పుల విరమణపై భారత - పాకిస్తాన్ మధ్య జరిగిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ వలసినదిగా పత్రికా ఎలేకరులు కోరగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే ఈ విధంగా అన్నారు: "కాల్పుల విరమణ అనేది ఎప్పుడూ మంచిదే. అయితే ఏ పరిస్థితులమీద ఆ ఒప్పందానికి చేరుకున్నారో దానిని గమనించవలసి వుంటుంది."

కచ్ ప్రాంతంలో ఒప్పందాన్ని పాకిస్తాన్ అమలు జరుపుతుందనే విశ్వాసాన్ని శ్రీ డాంగే వ్యక్తం చేశారు.

కచ్ జిల్లాలో నాల్గు రోజులు పర్యటించిన అనంతరం డాంగే బాంబాయికి తిరిగివెళ్తూ ఆయన కొద్దిసేపు ఇక్కడ ఆగారు.

వియత్నామ్‌లో వార్తా పత్రికల దిగ్బంధానికి అంతర్జాతీయ వార్తాసంస్థ ఆందోళన

జూరిచ్, జూలై 2

దక్షిణవియత్నాంలోని వార్తా పత్రికలపై తీవ్రమైన ఒత్తిడులు తెచ్చి వర్తమాన తీసుకొన్నందుకు తీవ్ర అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తంచేస్తూ అంతర్జాతీయ వార్తాసంస్థ దక్షిణ వియత్నామ్ ప్రభుత్వానికి టెలిగ్రామును పంపింది.

వినోబాభావే హర్షం

వార్ధా, జూలై 2

కచ్‌రాన్ ప్రాంతంలో యుద్ధ విరమణకు ఒప్పందం కుదరడం తనకు సంతోషాన్ని కలిగించిందని ఆచార్య వినోబాభావే నేడిక్కడ చెప్పారు.

ఈ ఒప్పందం దేశ ప్రతిష్ఠను భంగం కలుగకుండా ఎవరూ తగ్గకుండా శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు వీలు కల్పించిందన్నారు.

ఈ సమస్య గనుక అనుకున్న రీతిగా పరిష్కారమైతే ఇరుదేశాల మధ్యగల అనేక చిన్న వివాదాల పరిష్కారానికి ఇది మార్గదర్శకంగా వుండగలదని ఆయన చెప్పారు.

భారత పాకిస్తాన్ మధ్య ఆదరపూర్వకమైన మైత్రి ఏర్పడితే ఆసియాలోను, తదితర ప్రపంచంలోనూ శాంతి రక్షణకు తోడ్పడగలదని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

జయప్రకాశ్ సంతృప్తి

కచ్ యుద్ధ విరమణ ఒప్పందంపట్ల శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన సంతృప్తి ప్రకటించారు. ఈ ఒప్పందం ఉభయదేశాల మధ్యగల ఇతర వివాదాల పరిష్కారానికి తోడ్పడగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

సింహళపత్రికల హర్షం

కొలంబో, జూలై 2

కచ్-సింధు సరిహద్దుల్లో భారత పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధవిరమణ ఒప్పందానికి సింహళ పత్రికలు హర్షం వెల్లడించాయి.

పొరుగుదేశాలమధ్య ఉద్రిక్తత సడలడం సింహళం హర్షిస్తున్నదని టైమ్స్ ఆఫ్ సిలోన్ పత్రిక సంపాదకీయం రాసింది.

ఈ ఒప్పందం భారత పాకిస్తాన్‌లమధ్య సహకారానికి దారి సుగమం చేస్తుందనీ, ఈ దేశాల మధ్య మైత్రి ఈ ప్రాంతంలో శాంతికీ, స్థిరత్వానికీ హామీ ఏర్పరచుతుందనీ, అందువల్ల ఈ ఉభయదేశాలు తమ మధ్య ఏర్పడిన అపార్థాన్ని పూడ్చుకొనడానికి కృషి చేయాలని సింహళ ప్రజలు వాంఛిస్తున్నారని 'డైలీ న్యూస్' పత్రిక తన సంపాదకీయంలో పేర్కొన్నది.

లెబనాన్ ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు ఇంకా కాల్పులు కొనసాగిస్తున్నారని విదేశాంగ మంత్రి శ్రీ ఎస్. ఎస్. పింగ్ ప్రకటించారు.

కాశ్మీర్ విషయమై సంభాషణలు జరగవు

కేంద్రహోంమంత్రి శ్రీ నందా స్పష్టీకరణ

శ్రీనగర్, జూలై 3

"కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో భారతదేశం సంభాషణలకు పూనుకోబోదని కేంద్రహోంమంత్రి శ్రీ నందా నేడిక్కడ స్పష్టం చేశారు.

"పాకిస్తాన్‌తో కలిసి సౌహార్దంగా జీవించడానికి మనం సంసిద్ధులం. వారితో మైత్రికి కూడా సిద్ధమే. కానీ కాశ్మీర్ సమస్యసంబంధించినంత వరకూ సంప్రతింపుల ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టీకరించారు.

శ్రీ నందా నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల, కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

"కాశ్మీర్ భారతదేశంలో అవిభాజ్యమైన భాగం. కలకత్తా, మద్రాసు, కేరళ లాగానే అదికూడా ఒక ప్రాంతం" అని ఆయన స్పష్టీకరించారు.

కాశ్మీర్‌లో జనసామాన్య సేకరణ జరపాలనే నినాదాలను అందిస్తూ కాశ్మీర్ ప్రజ తమ తమ వృత్తులను స్వాతంత్ర్యంగా నిర్వహించుకుంటున్నదని మీరు చేశారు.

"కాశ్మీర్ ప్రజాభ్యున్నతికి కృషి చేయడమే నేడు అవసరం. రాష్ట్రాభివృద్ధికి అవరోధకరమైన వివాదాలు లేవనెత్తడం కాదు" అని ఆయన అన్నారు.

భారతదేశ స్వాతంత్ర్యం, సమగ్రతల రక్షణకు ఎట్టి త్యాగం చేయడానికైనా దేశం సిద్ధంగా వున్నదని ఆయన పునరుద్ఘాటించారు.

"పాకిస్తాన్ కానివ్వండి లేదా చైనా కానివ్వండి ఏ దురాక్రమణనైనా ఎదుర్కొనడానికి భారత సాయుధ దళాలు సిద్ధంగా వున్నాయి. కొంతమంది మతధాలను ఉపయోగించుకొని కాశ్మీర్ పేరుతో కలహం తెస్తున్నారని ఆయన విమర్శించారు.

దీనికుముందు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరంలో కాశ్మీర్ ప్రజలు రెండు ప్రధాన లక్ష్యంలో ముందుకు వచ్చారని, అందులో ఒకటి ప్రజల ఆర్థికాభివృద్ధి, మరొకటి విరుద్ధపాలనసుండి విముక్తిపొందడమని పేర్కొన్నారు.

భారత్, యుగోస్లావియా సాంస్కృతికసంబంధాలు ఒప్పందంపై సంతకాలు

బెల్‌గ్రేడ్, జూలై 2

రాబోయే రెండు సంవత్సరాల్లోను విద్య, సంస్కృతి, కళలలో భారతదేశం, యుగోస్లావియాల పరస్పరం తమ సహకారాన్ని మరింతగా విస్తృతపరుచు కోడానికి వీలుగా నిన్న నిక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి

ఆ ఒప్పందంపై యుగోస్లావియాలో భారత రాయబారి శ్రీ ఆర్. యస్. మణి, పక్షాలతో యుగోస్లావియా సాంస్కృతిక సంబంధాల సంఘ అధ్యక్షుడు డుసాన్ సోవిలేలు సంతకాలు పెట్టారు సంతకాల సమయంలో కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. దాగ్లా, యుగోస్లావియా విద్యామంత్రి కామ్రేడ్ వికోస్లావ్ లాలు హాజరయ్యారు.

శాంతియుత సహజీవనం ప్రతిబింబమే సోవియట్ వైదేశికనీతి

భారత ప్రధాని వెల్లడి

మాస్కో, జూలై 2

భారత్ - సోవియట్ దేశాలమధ్య సంబంధాలు ఉచ్ఛస్థితిలో ఉన్నాయని భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చెప్పినట్లు నేడు సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలియజేసింది.

సోవియట్ విదేశాంగ విధాన శాంతియుత సహజీవన విధానాన్ని పూర్తిగా ప్రతిబింబిస్తోందని ఒక యింటర్వ్యూలో ప్రధాని శ్రీ శాస్త్రి చెప్పినట్లు సోవియట్ పత్రిక కల్చర్ అండ్ లైఫ్ ఇటీవలి సంచికలో ఒక వ్యాసం ప్రచురించింది.

సోవియట్ విధానంలో పై అంశం చాలా ప్రముఖమైన విషయం. ఏ దుర్దినంలోనైనా, ఎప్పుడూ ఉన్న వివిధతలను గుర్తించడం అన్నమాట. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంవల్ల అదేశాల జాతీయ ప్రయోజనాల, సంప్రదాయాల అభివృద్ధికి అడ్డుకి యేర్పడుతుందనీ, ఘర్షణలకు దారితీస్తుందనీ అన్నారు.

సోవియట్ యూనియన్ భారతదేశ నాలక్ష్య ప్రణాళికకు సహాయం చేయడం లక్షలాది భారతీయులకు సంతోషం కలుగచేస్తుందనీ, సోవియట్ రష్యా చేసే సహాయం చాలా పెద్దదిగానూ, ప్రయోజనకారిగాను వుంటుందనడంలో తనకు విశ్వాసంవుందనీ ఆయన తెలియజేశారు.

శ్రీ దారివరి పిచ్చిహరిగారి ఆస్మిక మరణానికి సంతాపసూచకగా గన్నవరం నియోజకవర్గం సంయుక్త సంఘం జూన్ 25 న దేశీయ పట్టణములోని బార్బర్‌షాపులను మూసివేసి, బ్యాండు వాయిద్యాలతో పిచ్చిహరిగారి చిత్రాన్ని పట్టణమంతా వూరేగింపు జరిపారు.

సమ్మె కొనసాగింపుకు రాయలసీమ గ్రామాధికారుల నిశ్చయం

ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక సహాయం అసలు సమస్యను దాటవేయజూస్తున్నదని విమర్శ

కర్నూలు, జూలై 2

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక సహాయంపట్ల తాము పూర్తిగా ఆశాభంగం చెందామనీ, అందుకని రాయలసీమ ప్రాంత గ్రామాధికారులు తమ సమ్మెను కొనసాగించడానికే కృతనిశ్చయులై వున్నారనీ, రాయలసీమ గ్రామాధికారుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వై. సంజీవరావుగారు ఇక్కడ ప్రకటించారు.

"గ్రామాధికారులను పెడమార్గం పట్టించగోరి చర్చించేటందుకు అసోసియేషన్ కార్యవర్గం యీనెల 5 వ తేదీన యిక్కడ సమావేశం అవుతున్నది.

భారత ప్రభుత్వంపై ఇండొనీషియా సంస్థల విమర్శ

జకార్తా, జూలై 2

ఆసియా ఆఫ్రికా ద్వితీయ మహాసభకు ముందు ఇండొనీషియా అధ్యక్షుడిచ్చిన పిలుపు వ్యత్యాసం మరింత పెరిగిన పరిణామంగా వారికి అసంతృప్తి కలుగుటం సహజం" అని జకార్తాలోని నేషనల్ డెమొక్రాట్, సభ్యులు శ్రీ వి. పి. రామచారి (ఉపాధ్యాయ) నేడు ఒక ప్రకటన చేశారు.

కనిష్ఠ వేతన గ్రూపులో అంటే 1-39 రూపాయల మధ్య వేతనం పొందేవారికి మద్రాసు రాష్ట్రంలో రు. 33 ల కరువుభత్యం లభిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లోని అదే తరగతి ఉద్యోగులకు 28 రూపాయలు మాత్రమే గిట్టుతుంది, అని ఆయన వివరించారు.

మిగతా గ్రూపుల్లో కరువుభత్యం వ్యత్యాసం యీ క్రింది విధంగా వుంటుంది.

వేతనం రూ.	మద్రాసు రూ.	ఆంధ్రప్రదేశ్ రూ.	వ్యత్యాసం రూ.
90-149	50	35	15
150-209	65	47	18
210-300	81	51	30
300-399	81	31	50
400-500	90	31	59
501-600	95	25	65
600 పైన	90	25	60

పై పట్టికనుబట్టి యీ రెండు రాష్ట్రాల మధ్య కరువుభత్యంలో తరగతుల వారీగా వ్యత్యాసం రు. 5 మొదలు 90 వరకు వుంటే వేస్తున్నదని.

కరువుభత్యంలో ఈవ్యత్యాసం వీరొక్కరూ మాత్రమే కాదు. ఆంధ్ర కొత్త మద్రాసు రాష్ట్రంలో దరలు రాస్తే తక్కువ.

ఎటువంటి సాయంతో ఉద్యోగులకు కరువుభత్యం నిరాకరించి వారిని నష్టపరిచారు. ప్రస్తుత తరగతి ఉద్యోగుల కష్టనిష్ఠురాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

మద్రాసు ప్రభుత్వం ప్రకటన వెలువడిన తరువాత తాత్కాలిక సహాయం కోసం మన రాష్ట్రంలో ఉద్యోగులు జరుపుతున్న ఆందోళనను మరింత తీవ్రస్వరూపం దాల్చేలా చేయాలని శ్రీ రామచారి యీ ప్రకటనలో తెలియజేశారు.

శ్రీనగర్, జూలై 2

పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి శ్రీ నందా చేస్తేయగా సంభాషణలు సాగించారు. ఆ రాష్ట్రాలలో శాంతి భద్రతల విషయం వారితో ఆయన చర్చించినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ఆయన మంత్రివర్గ సహచరులతోను పోలీసు అధికారులతోను రాష్ట్రంలో రక్షణ చర్యలను మరింత కట్టుదిట్టంచేసే విషయమై నందా చర్చించారు.

మాజీ ముఖ్య మంత్రి బక్షీగులామ్ మహ్మద్ [illegible]

అమెరికా దురాక్రమణ చర్యలకు న్యాయాన్యాయ మేధావుల నిరసన

స్టీవెన్సన్ తన పదవికి రాజీనామా ఇవ్వాలని విజ్ఞప్తి

ఐ. రా. స. జూలై 2

వియత్నాం రంగంలో యుద్ధ వ్యాప్తి విధానానికి, డొమినికన్ రిపబ్లిక్‌లో ఏక పక్షంగా సైనిక జోక్యాన్ని కల్గించుకునే అమెరికా విధానాలకూ, నిరసనగా తన పదవికి రాజీనామా నివ్వవలసినదని, ఐ. రా. స లోని అమెరికా రాయబారి అడ్లాయ్ స్టీవెన్సన్‌ను కోరుతూ న్యూయార్కులోని 180 మంది సాహితీవేత్తలు, కవులు, శాస్త్రవేత్తలు ఒక ప్రకటన కావించారు.

అడ్లాయ్ స్టీవెన్సన్‌ను ఉద్దేశిస్తూ చేసిన బహిరంగ ప్రకటనలో "స్టీవెన్సన్ తీవ్రమైన అలోచన సాగించి ప్రమాద విదేశాంగ విధాన పద్ధతులను కాపాడేందుకే దృఢ నిశ్చయంతో ముందుకు రావాలని" ఈ మేధావులు కోరారు.

వారు తమ ప్రకటనలో ఇంకా ఈవిధంగా పేర్కొన్నారు:

"మేము మీతో రోటిపాయలవరకే మాట్లాడుతున్నాం. మన ప్రభుత్వం వియత్నాంలోనూ, డొమినికన్ రిపబ్లిక్‌నూ అవలంబిస్తున్న విధానాల ద్వారా ఐ. రా. స. ప్రతాపకను స్పష్టంగా ఉల్లంఘిస్తుండటాన్ని అత్యంత ఆందోళనతో గమనిస్తున్నాము. ఇరుయాక పరిస్థితులను, ప్రపంచవ్యాప్తంగా మరణాలను, బాధలను అరికట్టగల మానవతా ప్రాతిపదిక సూత్రాలను, అంతర్జాతీయ చట్టాలను, మన ప్రభుత్వం ఉల్లంఘించడాన్ని గమనిస్తున్నాము.

ఐ.రా.స.లో మన ప్రభుత్వ ప్రతినిధిగా అమెరికా ఆశయాల సాధనకు గతంలో చేసిన కృషి నల్పినమీద వ్యక్తిగా, మన ప్రభుత్వపు విధానాలను పరిశీలించవలసినదిగా కోరుతున్నాం. వియత్నాంలో యుద్ధ వ్యాప్తి దర్శనకు పాల్పడటమే గాక, మన ప్రభుత్వం ఏకపక్షంగా సైనిక జోక్యాన్ని కల్గించుకోవడం ద్వారా ఐ. రా. స. ను బలహీనపరచి ప్రమాదకర పరిస్థితులకు దారితీసేట్లు మన చేస్తున్నదని. మేము అభిప్రాయ పడుతున్నాము.

వాస్తవానికి నిరసనగాడుగు ప్రభుత్వమూ, ప్రభుత్వ ప్రతినిధిగా మీరూ చేస్తున్న తప్పుడు ప్రకటనలను గురించి కొంతమంది [illegible] ప్రకటనలకు న్యూయార్కు టైమ్స్ న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్‌లలోనూ పత్రికలలోనూ వచ్చిన వార్తలకు మధ్య వ్యత్యాసాలు పెక్కు గలవనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాము.

వివాదాలు ఏర్పడినప్పుడు శాంతియుత పరిష్కార మార్గాలను లక్ష్యపెట్టకుండా, ప్రపంచ న్యాయ సూత్రాలను పాటించడంలోనూ, నిజాయితీలోనూ వ్యవహరించవలసిన గతంలో మీరు వాగ్దానంచేశారు. కనుక మీరు వెనుదిరిగి ఆలోచించి మన ప్రమేయ విదేశాంగ విధాన పవిత్రతను పరిరక్షించే దృష్ట్యా ధృఢ నిశ్చయంతో ముందుకు రావాలని కోరుతున్నాం.

ఐ.రా.సలో అమెరికా రాయబారిగా వుండుతున్న మీరు మీ పదవికి రాజీనామా ఇవ్వాలని కోరుతున్నాం. తద్వారా అమెరికా ప్రజల అభీష్టాలను, మానవతా సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిల్చుదలసినదిగా అర్థిస్తున్నాం. మీరు మీ పదవికి రాజీనామా ఇవ్వడంద్వారా ప్రపంచ శాంతి సుస్థిరతకు ఎనలేని కృషి సల్పినవారౌతారు. అలా కాకుండా, సత్యం మాట్లాడకుండా మీరు మీదటవలెనే ఉండడం కొనసాగిస్తే మిమ్మల్ను మీరు అవమానపరచుకోవడమేగాక, ప్రపంచ ప్రజలందరినీ అవమానంపాల్జేసినవారౌతారు."

హూస్టన్ గోదావరిజిల్లా రాజమండ్రి సమీపాన తెనుగు కోనసీమ పండాయితీ 4 మాసములుండుకి సమావేశాలు లేనందువల్ల ఈనెల 22 వ తేదీన 5 గురు మెజిస్ట్రేటులు [illegible]

విజయవాడ అగ్నిబాధితులకు విద్యార్థుల సహాయం

విజయవాడ, జూలై 3

విజయవాడ దుర్గా అగ్రహారంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో కొంపా గోడూ కోల్పోయిన బాధితుల సహాయార్థం పట్టణంలోని విద్యార్థి కార్యకర్తలు రు. 350 లు వసూలుచేశారు.

ఈ మొత్తానికి నిధ్యుంగాని ఈ రోజు సాయంత్రం అగ్నిబాధితులకు పంపిణీ చేస్తున్నారు.

విద్యార్థి యూనియన్‌ల ఆధ్వర్యాన జరుగుతున్న ఈ సహాయ కార్యక్రమంలో పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. అప్పారావు, ప్రియులు యస్. శివరాం, సి. హెచ్. బాబూరావు, వెంకటేశ్వరరావు మున్నగువారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నూనె పరిశ్రమలో రష్యాసాధించిన అపారప్రగతి

మాస్కో, జూలై 2

రష్యా పత్రికా వార్త గోనాలలోని చమురు బావి నూనెతో చమురును, నూనె పదార్థాలను, పరస్పర ప్రయోజన కరమైన వస్తువులలో సరఫరా చేయగలస్థితికి యీనాడు సోవియట్ యూనియన్ చేరుకున్నది.

వచ్చే 5 పంచవర్షాల వ్యవధిలో సోవియట్ యూనియన్ ప్రాంతాన్ని 60 లక్షల టన్నుల నూనె ఎగుమతిచేయడానికి కుదుర్చుకున్న ఒప్పందం [illegible]

విద్యుచ్ఛక్తి శాఖ పనివారి పట్ల తిరిగి వివక్ష

గుంటూరు, జూలై 1

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక సహాయం విషయంలో విద్యుచ్ఛక్తి శాఖలోని పర్మనెంటు పనివారిని పార్టు-టైము ఉద్యోగులుగా పరిగణించి వారికి రు. 5/ వంతున కరువుభత్యం యివ్వాలనీ, ఇతర విద్యుచ్ఛక్తి శాఖ పనివారలకు పథకం చూపిస్తామే కాగలదనీ ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రకటన చేశారు.

మన్నెవార్తలు పనివారు, ఆపరేషన్ సర్కిల్ పనివారు పూర్తికాలంపనిచేసేవారు తప్పనిసరిగా ఉద్యోగులవారనీ వారికి నెలవారీ వేతనాలు, ప్రావిడెంటు నిధి, ఎర్నర్ లీవు మున్నగు సౌకర్యాలను చేకూర్చవలసి ఉన్నారనీ అంటూనే ఇతర శాఖలలోని ప్రమోట్రోగులు తమను మధ్య నిలవక చూచుచున్నారనీ వెంకటపతి ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న ఖర్చుతో తమ సంక్షేమాన్ని తెలుపుతున్నదనీ ఆయన అన్నారు. ఈ పథకాన్ని వెంటనే అమలు జరపాలని కోరారు.

ఆపరేటర్లు, లైన్ కరల పనివారును మూసివేసినంతలో విలీనం చేసే సూత్రాన్ని సమర్థించారు. పనివారికి అమలుజరపలేదనీ, ఈ విధంగా విలీనం చేసినందుకు రైల్వేమెన్లకు మూడు ఇంక్రిమెంట్లలో రూ. 90 - 209 గ్రాంటులో వుండి తాత్కాలిక సహాయము రు. 15/- వరకు పొందివుండేవారని వారి ప్రస్తుత జీతం రు. 30/- అయి ఉండ వలసిన రు. 8/- తాత్కాలిక సహాయం మాత్రమే లభించిందనీ, ఇది పర్మనెంటు పనివారికి తీరని అన్యాయంజేయడమే కాగలదనీ అన్నారు.

అందుచేత 1961 నవంబరునుండి మూడు వేతనాన్ని కరువు భత్యాన్ని విలీనంచేసే సూత్రాన్ని అమలు జరపాలనీ, తమ న్యాయమైన కోర్కెలకోసం ఆందోళనకు దిగవలసిన [illegible]

ఆంధ్ర యూనివర్శిటీ బి. యస్‌సి. ఫలితాలు

2-8 పేజీల్లో

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ మెట్రిక్, విద్వాన్, ఫస్ట్ యం.బి.బి.యస్., యం. ఏ. ఫలితాలు

[8 వ పేజీలో]

ఆంధ్రమద్రాసుల మధ్య కరువు భత్యంలో వ్యత్యాసం

శ్రీ వి. పి. రాఘవాచారిగారి ప్రకటన

హైదరాబాద్, జూలై 1

"రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకిస్తున్న కరువుభత్యం రేటుకూ, మద్రాసు రేటుకు యిటీవలకే చాలా వ్యత్యాసంవుంది. మద్రాసు ముఖ్యమంత్రి తిరిగి తమ రాష్ట్ర ఉద్యోగుల కరువుభత్యం రేటును, అక్టోబరు మొదటి తేదీ నుండి కేంద్రంతో సరిసమానంగా పెంచుతూ ప్రకటించారు.

"ఆంధ్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన తాత్కాలిక సహాయంపట్ల ఉద్యోగులంతా తమ తీవ్ర అసంతృప్తి ప్రకటించారు. మద్రాసు - ఆంధ్రలమధ్య కరువుభత్యంరేట్లలో యిప్పటికే వున్న వ్యత్యాసం మరింత పెరిగిన పరిణామంగా వారికి అసంతృప్తి కలుగుటం సహజం" అని జకార్తాలోని నేషనల్ డెమొక్రాట్, సభ్యులు శ్రీ వి. పి. రామచారి (ఉపాధ్యాయ) నేడు ఒక ప్రకటన చేశారు.

కనిష్ఠ వేతన గ్రూపులో అంటే 1-39 రూపాయల మధ్య వేతనం పొందేవారికి మద్రాసు రాష్ట్రంలో రు. 33 ల కరువుభత్యం లభిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లోని అదే తరగతి ఉద్యోగులకు 28 రూపాయలు మాత్రమే లభిస్తుందని, ఆయన వివరించారు.

మిగతా గ్రూపుల్లో కరువుభత్యం వ్యత్యాసం యీ క్రింది విధంగా వుంటుంది.

వేతనం రూ.	మద్రాసు రూ.	ఆంధ్రప్రదేశ్ రూ.	వ్యత్యాసం రూ.
90-149	50	35	15
150-209	65	47	18
210-300	81	51	30
300-399	81	31	50
400-500	90	31	59
501-600	95	25	65
600 పైన	90	25	60

పై పట్టికనుబట్టి యీ రెండు రాష్ట్రాల మధ్య కరువుభత్యంలో తరగతుల వారీగా వ్యత్యాసం రు. 5 మొదలు 90 వరకు వుంటే వేస్తున్నదని.

కరువుభత్యంలో ఈవ్యత్యాసం వీరొక్కరూ మాత్రమే కాదు. ఆంధ్ర కొత్త మద్రాసు రాష్ట్రంలో దరలు రాస్తే తక్కువ.

ఎటువంటి సాయంతో ఉద్యోగులకు కరువుభత్యం నిరాకరించి వారిని నష్టపరిచారు. ప్రస్తుత తరగతి ఉద్యోగుల కష్టనిష్ఠురాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

మద్రాసు ప్రభుత్వం ప్రకటన వెలువడిన తరువాత తాత్కాలిక సహాయం కోసం మన రాష్ట్రంలో ఉద్యోగులు జరుపుతున్న ఆందోళనను మరింత తీవ్రస్వరూపం దాల్చేలా చేయాలని శ్రీ రామచారి యీ ప్రకటనలో తెలియజేశారు.

మన రాజకీయాలు:

యావజ్జాతి జీవితాన్ని తన గుప్పెట పెట్టుకున్న దుష్టకూటమి

మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగార్ల మధ్య ప్రారంభమైన బహిరంగ వాగ్వాదం, ప్రభుత్వ ఆహారవిధానాల వివాదాలకోసరకాన్ని పైవల్యాన్ని బహిర్గతంచేసింది.

ప్రజల యోగక్షేమాలంటే ఏ మాత్రం లక్ష్యం లేని ఒక దుష్టకూటమి ఢిల్లీలో తిష్ట వేసి ఉందని జాతి భవిష్యత్తంతా వీరి గుప్పెటలో ఉన్నదని, వారంరోజుల క్రితం నాయక్ చేసిన ప్రకటన రిత్తి వల్లాంపై బాంబు విసిరినట్లయింది. నాటినుండి నేటివరకు ప్రతిరోజూ నాయక్, సుబ్రహ్మణ్యంగారలు ఏదో ఒక ప్రకటన చేస్తూనే ఉన్నారు. ఒకరు వాదనను మరొకడు నిరాకరిస్తూనే ఉన్నారు. చివరకు కేంద్ర హోత్తికి లొంగి, నాయక్ వెనుకకుగు వేశాడు. ఏ ఒక్క వ్యక్తిమీద ఆరోపణలు చేయటం తన ఉద్దేశం కాదని బ్యూరాక్రటిక్ యంత్రాంగం పైన మాత్రమే తాను విమర్శ చేశానని తప్పుకున్నాడు.

కాగా ప్రజాతంత్ర వాదులంతా శ్రద్ధగా గమనించవలసిన అంశాలు కొన్ని ఈ వాగ్వాదంలో వెల్లడైనాయి.

దేశంలో ఆహారపరిస్థితి చాలాప్రమాదకరిస్తున్నది. తరుగుతున్నట్లైనా మహారాష్ట్ర పరిస్థితి మరీఅధ్వాన్నంగా ఉంది. కుటుంబానికి రోజుకి, కిలో లేక అర్కిలో ధాన్యంమాత్రమే మహారాష్ట్ర గ్రామసీమలలో లభిస్తున్నది.

రైతాంగం ఎక్కువగా వాడే జొన్నల సేకరణకు మహారాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది కాని అందులో జయప్రదంకాలేదు

రాష్ట్రంలో 33 లక్షం టన్నుల జొన్నపంట మందిందని అంచనా. అందులో కనీసం 8 లక్షల టన్నులైనా సేకరించాలని ప్రభుత్వ లక్ష్యంకాగా సేకరించింది 2 లక్షం 30 వేల టన్నుల మాత్రమే.

కేంద్రం సహాయ నిరాకరణ చేయటం కల్లనే ఈ నష్టం వివరమైందని నాయక్ ఆరోపణ. ముందు జాగ్రత్త లేకుండా ఏదో పెద్దమనకార్యం చేస్తున్నట్లు ధాన్యసేకరణను పూనుకోవటమే నాయక్ ప్రభుత్వం చేసిన తెలివితక్కువ అని కేంద్రమంత్రి ఎత్తి పొడుపు.

ఆహార ధాన్యాల వ్యాపారంలో క్రమపద్ధతి ప్రభుత్వమే నిర్ణయించాలి కాని వర్తకులు, దళారులు, ఇష్టానుసారం వ్యవహరించటానికి వీలుగా ఉండకూడదు. ఈ విధమైన ధోరణి ప్రజలకు నష్టదాయకమవుతుంది. ఇదంతా ఒక ఎత్తు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఈ శక్తులతో లాలూచీ పడి వ్యవహరిస్తున్నది. ప్రజలను మోసపుచ్చటానికి బోగస్ ధాన్యవ్యాపారాన్ని జాతీయంచేయాలంటూ కాంగ్రెసు మహాసభలలో తీర్మానాలు మాత్రం ఆమోదిస్తున్నారు.

ఈ దుష్ట కూటమిని ఓడించే శక్తులు కూడా దేశంలోఉన్నాయి కార్మిక, కర్షకమధ్యతరగతి తదితర పేద ప్రజానీకం ఈ గుత్త వర్గాల దోపిడీకి గురవుతున్నారు. ఈ వర్గాలు సమీకరిస్తే, ధరలు తగ్గించాలంటూ ఆందోళన చేస్తున్నాయి. బోగస్ వ్యాపారాన్ని పైగ్రేటు ద్వారా కుంటలను జాతీయం చేయాలనే కోర్కెను అనాదికాలను బలంచేశాయన్నది. కాంగ్రెసువారంటూ పిచ్చుకుంటే ఈ కోర్కెను బలపరచేవారున్నారు.

ఈ శక్తులన్నీ ఐక్యమై, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లయితే జాతీయీకరణ సాధ్యమవుతుంది. లేకపోతే ఈ నష్టపోయిన ఈ దుష్ట కూటమి ఎవరాలను ఓడించడం సాధ్యం.

మరొక అంశం కూడా గమనించవలసి ఉంది:

రైతుకు అధికోత్పత్తి పొందేటట్టు ప్రోత్సాహం కలిగించడం అత్యవసరం. వ్యవసాయికవసరమైన, రసాయనిక ఎరువులు, తదితర సామాగ్రి సరసమైన ధరలకు రైతులకు లభించడంలేదు. వివరమైన ధరలకు బ్లాక్‌మార్కెట్లో కొనవలసివస్తున్నది ఇంత అప్పు పెట్టి ఉత్పత్తిచేసిన ధాన్యానికి వరసమైన ధర పొందాలని రైతుకూడా ఎదురుచూస్తాడు సహజం.

కనుక, ప్రభుత్వం, రైతాంగంవద్దనుండి నిర్ణీతధరకు, లెవీగా కొంత భాగం ధాన్యాన్ని సేకరించడంతోపాటు, అధికంగా వచ్చినదిగా రైతుకు సౌకర్యం కలిగించే మార్గాలు కూడా చేయాలి. రైతు అవసరాన్ని స్వార్థానికి వినియోగించుకునే దళారీవ్యాపారస్తులను రంగంనుండి తొలగించాలి.

కీలకమైన ఈ బాధ్యతతీసుకోనిదే ఆహార ఉత్పత్తి పెరగబోదు. ఉత్పత్తిపరుగంట మాత్రమేకాదు రావటంగాని జరిగే పనికాదు.

సోవియట్ నూనె పంపిణీకి విదేశీ కంపెనీల నిరాకరణ

ఆహారోత్పత్తి ఎంత తీవ్రంగాఉందో, కిరోసిన్, డీసెల్ ఆయిల్ కొరత అంత తీవ్రంగానూఉంది. కిరోసిన్‌లో బ్లాక్‌మార్కెటు విస్తరిస్తున్నది.

ఈ నూనె కొరతకు ప్రధాన కారణం. విదేశీ నూనె కంపెనీల కుట్రలు.

మనకు అవసరమైన కిరోసిన్ అయిల్‌లో 65 శాతం, హైస్పీడ్ డీసెల్ నూనెలో 29 శాతం, మన దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. లోస్పీడ్ డీసెల్ ఆయిల్‌వంటి సరుకు ఉత్పత్తిలో మనం ఇప్పటికే స్వయం సమృద్ధి సాధించాము.

కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ ఎస్సో, కాల్టెక్స్, బ్యాషెల్ వంటి కంపెనీల నూనెలను పాశ్చాత్య దేశాలనుండి, దిగుమతి చేసుకుంటున్నారు. ఇవుమధ్య విదేశీ మారకం ఎంతో అవసరమవుతున్నది.

ఈ అవసరం తగ్గించేందుకై, ఈ సంవత్సరం ఏప్రియల్ 1 న, ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసింది. రూపాయి మారకానికి అంగీకరించే సోవియటుయూనియన్ మాత్రమే ఇకముందు కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ నూనెలను దిగుమతి చేసుకోవాలి తప్ప, పాశ్చాత్య దేశాలనుండి దిగుమతి చేసుకోరాదు అనే దే ఆ ఉత్తర్వు.

దాంతో ఎస్సో, కాల్టెక్స్, బ్యాషెల్ కంపెనీలు, సహకార సహకార ప్రారంభించాయి. సోవియట్‌నుండి దిగుమతి అయ్యే నూనెలను తాము సరఫరాచేసే లేకపోతే పోయాయి

జూన్ 10 న ప్రభుత్వం ఒక ఆదేశాన్ని జారీచేసింది. ఏ కంపెనీకైనా, నూనె సరఫరా చేయకపోతే, సోవియట్ నూనెను దిగుమతి అయ్యే సమయంలో తాము సరఫరాచేసే లేకపోతే పోయాయి

ఈ ఉత్తర్వుల ఫలితంగా 10 కోట్ల రూపాయల మేరకు మనకు విదేశీ మారకం ఆదా అవుతుంది.

సోవియట్ నుండి, కిరోసిన్, డీసెల్ నూనెలు దిగుమతి అవుతున్నాయి.

కాగా ఈ నూనెలను సరఫరా చేయటం ఎలాగా?

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తన పంపిణీ వ్యవస్థనంతా నిర్వహిస్తున్నది. కాని, ఈ సంస్థ ఒక్కటే ఈ పని చేయలేదు. దేశం నలుమూలలకూ సరఫరా చేయటానికి కనీసం ఇరవై కంపెనీలు కావాలంటే. ఎస్సో, కాల్టెక్స్, బ్యాషెల్ కంపెనీలవన్ని పాదన సంస్థలుకూడా పనిచేయాలి.

బ్యాషెల్ కంపెనీ మొదట బెహరించినా ఇపుడు సోవియట్ నూనె పంపిణీకి అంగీకరించింది. కాల్టెక్స్ కంపెనీ తన స్టోరేజీ కేంద్రాలను, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు కౌలుకివ్వటానికి అంగీకరించినట్లు వార్త.

కాని ఇంకటికో సంతృప్తిపడటం పూర్తి అవేదన.

నూనె సరఫరా ఈ విదేశీ కంపెనీలు చేయటంలో ఉన్నంతవరకు ఆయుగడుగునా వారు పంపిణీ ఏర్పాట్లను ధ్వంసం చేస్తూ, సమస్యలు కల్పిస్తూనే ఉంటారు.

ఈ నూనె విదేశీకంపెనీలను జాతీయం చేయటం తక్షణ కర్తవ్యం. ఒక్క 1964 సంవత్సరంలోనే ఈ యీ రు కంపెనీలు 6 కోట్ల 24 లక్షం లాభం సంపాదించాయనే అంకెలనుబట్టి వాటిని జాతీయం చేయవలసిన అవసరం స్పష్టమౌతుంది.

కాని ప్రభుత్వం అందుకు సిద్ధంగాలేదు

బిర్లాలవత్తిడి

బిర్లా ముఠాకు చెందిన ఈస్టర్న్ ఎకనామిస్టు పత్రిక జూన్ 25 సంచికలో ఒక సుదీర్ఘ సంపాదకీయం ప్రచురించింది. నూనెశోధనలు ఎవరో ప్రైవేటు వర్తకులు దాన్ని పంపిణీ చేస్తారని ప్రభుత్వానికి ఇది సలహా ఇచ్చింది. సోవియట్ నూనెను దిగుమతి చేయకోయి అని చెప్పే హక్కు ఎవరికీ కంపెనీలకు పుట్టదని అనేసమయంలో ప్రజల అవసరాల దృష్ట్యా, ఆలా చేయకోవలసివస్తుందని తన తప్పుపడుతూ, ఉపయోగపడే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వం ఆ అభిప్రాయాన్ని అమలుజరపటం లేదు.

ప్రైవేటు ఏజెంటు నూనెలు పంపిణీ చేసే ఎదేశంలోనూ కేంద్ర నూనెధరాలు ఉన్నాయి. కేవలం సోవియట్ మైననే ఆలా ఎందుకు? ఇదంతా దేశాలనుండి నూనెను దిగుమతి చేసుకునే అవకాశం ప్రైవేటు కంపెనీలకు కలిగించాలనుకోవటమే అభ్యర్థించింది.

విస్తారం సామాన్యమైనది కాదు. 'తలుపు దొడ్లా పోయాయి నుమా' అని బెదిరించి, పోయి మంత్రి నందాచే పాస్టాంగ దండపమాణాలు చేయించి గడిగిన ముఠాఇది. బెంగాల్ ప్రభుత్వం విస్తరించిన దొంగ వ్యాపారస్తులను విడిచిపెట్టుగోరిగిన వర్గం.

అట్టి బిర్లా ముఠాను కాదని విదేశీ నూనె కంపెనీలను ప్రభుత్వం, ఎలా జాతీయం చేయగలదు?

ఆహార రంగంలోనేనే నూనె సరఫరా లోనూ, జాతి జీవనాన్ని పీల్చివేస్తున్న ఈ దుష్ట కూటమి విష కౌగిలి బిగ్గర చేయగల శక్తి ఐక్య ప్రజా పోరాటాలకు మాత్రమే ఉన్నది.

—బలరామమూర్తి

వియత్నాంలో అమెరికా పైశాచిక చర్యలు!

అధ్యక్షుడు జాన్సన్ మానవాళి శత్రువుగా నిరూపణ

వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదం పైశాచికత్వం పెచ్చుమీరింది. దక్షిణ వియత్నాంలోని తమ తాబేదారీ ప్రభుత్వాన్ని జాతీయ విముక్తిసేనల నుండి రక్షించాలనే పేరుతో వరుసగా మిలిటరీ సహాయాలను, విమాన దళాలను, నౌకా బలగాలను ఉపయోగిస్తూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ క్రమక్రమంగా మరింత ఉధృతిలోకి దిగుతున్నారు.

వియత్‌కాంగ్ గెరిలా దళాలు ఉత్తర వియత్నాం నుండి అయినా, అదనపు బలగాలు చేరుతున్నాయనే సాకుతో ఉత్తర వియత్నాం పీపుల్స్ రిపబ్లిక్‌పై బందంగాలకి అమెరికన్ విమానాలు నెలరోజులకి అమెరికన్ సైన్యాలు బాంబులను వేస్తున్నాయి. పైగా కేంద్రాలపైన, రహస్యస్థావంతులపైన విధ్వంసకరాయుధ చేయకపోతే, పారిశ్రామిక కేంద్రాలపైన, గ్రామాలపైన అన్నపుత్రులపైన మారణహోమం జరిపించుతున్నాయి. పిల్లలు, స్త్రీలు, రైతులు తాండవం చేస్తున్నాయి.

ఈ దాడులను అమెరికన్లు 'గాల్ఫ్ ఆఫ్ టాంకిన్' (అపకేవర్ స్ట్రాంగ్లర్) పేరు పెట్టారు.

బ్రమ్మటి అధ్యక్షుడు జాన్సన్ గొంతెమ్మ కోర్కెలు నెరవేరలేదు. మరియు యుద్ధంలో జాతీయ విముక్తి సైన్యాలను ఓడించాలనీ, తమ తాబేదార్ అధికారం నిలబెట్టాలనుకున్న ఆశలు ఎదురుదెబ్బలు కల్గిలున్నాయి.

గెరిల్లాదళాలు అయినా చేయకున్నా విజయానికి ఇబ్బందులు కానేవు. దక్షిణ వియత్నాం సేనలకు అమెరికా విరివిగా ఆయుధాలు అయినా, మరుగుదొడ్డే విజయానికి జాతీయ విముక్తి సేనలకు ప్రజల సహకారమూ ఉన్నాయి. దక్షిణవియత్నాం సేనలుమంచి దళాలు దళాలే అమెరికన్ ఆయుధాలతోనే గెరిలాలకు లొంగిపోతున్నారని, అమెరికన్ ఆయుధాలను విల్చేసిన సోవియట్ గెరిల్లా స్వాధీనపరుచుకుంటున్నారు జాతీయ విముక్తి సేనలకు అయినాకొరతనే ప్రమే పుంకక్కరలేదు జూన్ 10 తేదీ న్యూయార్క్ టైమ్స్ వత్రికలో ఎల్ ఫెస్ బుర్జ్ దీర్ఘవ్యాసం వ్రాశాడు.

పెంటగన్ కొత్త పన్నాగం

'పరిమిత యుద్ధం' ప్రమాదకరమైనదనీ కాగా అమెరికన్ సైన్యాధికారులు (పెంటగన్) సలహాలో అధ్యక్షుడు జాన్సన్ మరింత పూనికతోనిలబడుతున్నారు. అవసర కేసియ్యాం యుద్ధంలో పాల్గొంటున్న 81 వేల అమెరికన్ సేనలతోపాటు మరో 50 వేల సేనలను దీనికి నిర్ణయించినట్లుగా జూన్ 8 వ తేదీ వాషింగ్టన్ వత్రిక వ్రాసింది. "వియత్నాం యుద్ధస్వభావం మారిపోయింది, అమెరికన్ కాల్పులాం యుద్ధంగంగా మరింత ఎక్కువగా దిగుతున్నాయి" న్యూయార్క్ టైమ్స్ అంచనా వెల్లడించింది.

"అసియా ఖండంలో పెద్దవుతున్న మాయిపై యుద్ధంలో దిగాడాడు" గమనించిన జనరల్ మాక్ ఆర్థర్ నలో అందరు యుద్ధ ప్రవీణుల సలహాను విస్తరిస్తూ, చివరకు అదే పూనికతో దిక్కుతోచకుండా అమెరికా దిగుకున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించింది.

యుద్ధోన్మాదం కొత్తపుగుంపుకు రోజుకొకరీతిగా వియత్నాంలో అమాయక ప్రజలపై అమెరికన్ విమానాలనుండి పారాచూట్ పైనుండి యుద్ధరంగాలలో పడవేస్తున్నారు. తాబేదారి సేనలలోనికి అమెరికన్ కాల్పులు, ఆస్ట్రేలియా సేనల కంటే వియత్నాంలో ఆయుధాలను, ప్రాంతాలపై దాడులు చేస్తున్నాయి పైనుండి విమానాలు దాడులు. క్రిందనుండి ఆకస్మికదాడులు తమ దళాలకు "గాలించి, ధ్వంసం చేసే" ఆదేశాలను అమెరికన్ సైన్యాధికారులు ఇస్తున్నారు.

ఫలితం శూన్యం

విస్తరిస్తున్న గెరిల్లా దళాలను నలువైపులనుండి గాలిచుట్టుకున్నారు. అడవి మధ్య గెరిల్లాదళ తమ దాడులు చేస్తూనే వారు మారి పులువారి తమ గోత్త ఎత్తుగడలను నుండి ప్రారంభిస్తూ అమెరికన్ సైన్యాలు దొరకనివి, గాలింపు ఆయుధాలు మోసుకుపోరని కోరుకుంటారు.

కాని నిజం విరుద్ధమవుతూ క్రమంగా జరుగుతున్నది.

ప్రశాంత్

పనులోనే. ఏ గవర్నర్ నుండి జూలై 1 తేదీ హామీపత్రిక ఎలేలని కథన ప్రకారం గెరిల్లా దళాలు "గాలింపు ధ్వంసం" చేయాలన్న అమెరికన్ కొత్త సన్నాహాలు నాకు విధ్వంసమయిన ఎదిరికోవే అంగీకరించుకున్నాయి.

బ్రిటిష్ ప్రధాని హారల్డ్ విల్సన్ మొన్నటి పర్యటనలో వియత్నాం సమస్యపై ఆమోదించిన ప్రకటనలో అమెరికా వియత్నాంలో ఆయుధాలను, సైనికులను పంపిస్తూ ఉన్నప్పటికీ అమెరికా ధ్యేయం నెరవేరలేదు. గత ఇరవై మాసాలుగా అమెరికాపై ఆధారపడుతూ తాబేదారీ ప్రభుత్వాలు 11 సార్లు మారాయి మొత్తం దేశంలో 1 కోటి 40 లక్షల జాతీయ విముక్తిసేనల అధీనంలో పల్లె ప్రాంతంలో ఒక కోటి ప్రజలున్నారు. కేవలం సైగాన్‌నగరం, ముఖ్య అమెరికన్ సైనిక కేంద్రాలూ పట్టు తప్పిన పట్టణాలు మాత్రమే నేడు తాబేదారీ ప్రభుత్వాధీన పరిస్థితులు.

అంతేగాక, ఈ కేంద్రాలమధ్యరహదారులు కూడా ఇబ్బందులమయం. సైగాన్ ప్రభుత్వం విమానాల్వారా నగరాలకు సరుకులు అందిస్తూనే అమెరికాను అర్థించింది. వరిపంట కోసేసింది. కేవలం అమెరికన్ల ఆధీనంలో ప్రధానమూ దక్షిణ వియత్నాం ఎక్కడో కనిపిస్తూ కూడా పూర్తి లేదని విమర్శించబడ్డది.

అంతేగాక అమెరికా వేసుకున్న యుద్ధపూనాం. ఎత్తుగడలన్నీ వరాజయం పొందాయనటంలో ఎలాంటి సందేహంలేదు. వారాలకాలంలో జాతీయ విముక్తిసేనలు మరింత ఎత్తులోకి చేరుతున్నాయని వార్తలవస్తున్నాయి కేంద్ర సైనిక కేంద్రమైన దా నాంగ్ పై గెరిలాదళాలు మెరుపుదాడిచేసి 28 విమానాలు ధ్వంసం చేశారు. దాడులు తాళాలార్పడం వల్లనూ అంగీకరించలేదు కేంద్రాలపై కూడ గెరిల్లా దాడులు ఎక్కువయ్యాయి

స్వతంత్రవాదులవల్ల వియత్నాం ప్రజలు కోరుకుంటున్నారు తాబేదారీ ప్రభుత్వం అమెరికన్ ఏమాత్రంముందు పారిపోయి అమెరికా వదిలివెళ్ళిపోతుందో అనే ఆందోళన అమెరికన్ సైనికులలోనే కలిగిస్తున్నది. అమెరికన్ సైనికులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు.

అమెరికా ప్రజలలో వియత్నాం యుద్ధం పట్ల వ్యతిరేకత పెరుగుతోంది. ఆ దేశంలో ఆందోళనలు ప్రదర్శనలు జరుగుతున్నాయి. అమెరికా ప్రజలు ఈ యుద్ధం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ కార్యక్రమం

—ఒక పరిశీలన

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం పూర్తిగా రివిజనిస్టు ధోరణి కలిగివున్నదనీ. సిద్ధాంతరీత్యా 'వర్గ సామరస్యానికి' పునాదులు వేస్తున్నదనీ, కాంగ్రెసు అడుగుజాడలలో పోతున్నదనీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ విడిపోసింది. ఈ విడిపోటలో ఏపాటి యదార్థం వుందో పరిశీలిద్దాం.

గత సంవత్సరం వాడ కలకత్తా కాంగ్రెసులో ఆమోదించిన కార్యక్రమం వాడు చెప్పుకొనేటంతటి విప్లవాత్మకంగానూ వుందేమో చూద్దాం. దానిలో రూపొందించిన ప్రధానాభివాదనలను విమర్శిస్తే, వాటిని పరిశీలించి, అవి సరిగ్గా వున్నాయో లేదో ప్రస్తుతం వున్న యథార్థస్థితులు సవిపరీతపరిచిస్తున్నాయో లేదో, గ్రామీణవర్గానికి ప్రజాసానికానికి నిజంగా విప్లవాత్మకమైన కార్యవిధానాన్ని సూచిస్తున్నాయో లేదో పరిశీలించారి, ఆ విధంగా పరిశీలించేటప్పుడు వారి భావనలకు భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమానికి చేసిన ఎక్కడుందో ఆ భేదాల ప్రాముఖ్యం ఏమిటో పరిశీలించవలసి వుంది.

ఈ సిద్ధాంత విషయాలలోకి వెళ్ళదోయ్ ముందు శ్రీ యం. బసవపున్నయ్య ప్రసంగంలో పెట్టిన సుపాయిదా కార్యక్రమంలో కలకత్తా మహాసభ చేసిన మార్పులేమిటో చూడడం ఆసక్తిజనకంగా వుంటుంది. శ్రీ బసవపున్నయ్య సూపాయిదాను శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ కొన్ని ప్రధాన విషయాల మీద నే విమర్శించాడు. మన విప్లవం యొక్క ప్రస్తుత దశలో జాతీయ ప్రజాతంత్రమూ, పెట్టుబడిదారీ విధానాన్ని వ్యూహాత్మకములైన గమ్యాలుగా వుండాలని ఆయన అంగీకరించారు.

ప్రధానమైన తేడా ఏమీ లేదు. బసవపున్నయ్య సూపాయిదానే మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ స్వీకరించింది. మొత్తం మీద శ్రీ నంబూద్రిపాద్ విమర్శను లెక్కచేయనే లేదు.

1964 డిసెంబరు 18 న శ్రీ రామమూర్తి కలకత్తాలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కలకత్తా మహాసభమీద వివేచన జరిపారు. అది అయ్య చేసిన దాంట్లో ఆయన నంబూద్రిపాద్‌కు పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్‌ను గురించి వరిమైన అవగాహన లేదనీ. అవకాశవాద ధోరణిలో ఆయనలో రాజీపడడం అనేదే లేదనీ విస్పష్టంగా ఆయన చెప్పేడు. ఈ విమర్శ గురించి శ్రీ నంబూద్రిపాద్ ఏమన్నారో మరి తెలియలేదు.

కార్యక్రమం సూపాయిదాలో ఆ యిదు మార్పులు చేశారు.

మొదటిది: స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ బూర్జువా వర్గం పాత్రాన్యాపనమూ ప్యూడలిజమూ మధ్య సమస్థితిని నిలిపే పాత్రనే నిర్వహించిందని సూపాయిదాలో నిర్వచించబడింది. ఆ "సమస్థితిని నిలిపే" అనే మాటకు బదులు కార్యక్రమంలో "పూర్వపడే" అనే మాటను వాడేరు. స్వాతంత్ర్య పోరాటకాలంలో జాతీయ బూర్జువా వర్గం పాత్రాన్యాపనం విషయంలో కొంతవరకు వ్యతిరేక పాత్రనే నిర్వహించిన దని అంగీకరించారు. మన జాతీయ పోరాటాన్ని సరిగా అర్థం చేసుకొనేటందుకు జరిగిన ప్రయత్నంగా దీనిని భావించవచ్చును. ఆ విధంగా దానిని అభినందించవలసిందే.

రెండోది: ప్రస్తుతం వున్న బూర్జువా పాత్రాన్యాన్ని ప్రభుత్వాన్ని తొలగించి దానిస్థానే గ్రామీణప్రజల రాజ్యాంగాన్ని దృఢమైన కార్మిక-కర్షక మైత్రి ప్రాతిపదిక మీద కార్మికవర్గం నాయకత్వాన ప్రభుత్వాన్ని ఏర్పరచాలని ఆ కార్యక్రమం చెప్తుంది. ఇదొక వరస్పర విరుద్ధమైన మాట. ప్రజాతంత్ర ప్రజల రాజ్యాంగం ఆ నన్నట్టు దానిలో జాతీయ బూర్జువావర్గానికి చోటుపుండదు. కానిముపాయిదా మొదటి పేజీలో విప్లవం విజయం పొందేక ఏర్పడే నూతన ప్రజాతంత్ర ప్రభుత్వంలో జాతీయ బూర్జువా వర్గం ఒక భాగంగా వుంటుందని చెప్పారు.

ఇప్పుడు అది మారింది. 'నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం' ఏర్పడాలన్నాడు. అంత ప్రధానమైన మార్పుచేయడంకోసం, పదం లో అంత తప్పుడు సిద్ధాంతం ఏం ప్రతిపాదించారో సమాధానం లేదు.

మూడోది: ప్రస్తుత భారత రాజ్యాంగాన్ని నిర్వచించే విషయంలో జరిగిన మార్పు అది. "ప్రస్తుత భారత రాజ్యాంగయంత్రం బూర్జువా భూస్వామివర్గాల పరిపాలనకు సాధనం. దానిమీద ఇడాబూర్జువాల నాయకత్వం. వారు పెట్టుబడిదారీ అభివృద్ధికంటా సమగ్రమైంది లక్ష్యంలో అంతకంత కఠినంగా విదేశ గుత్త పెట్టుబడివర్గాలతో మిలాఖతు అవుతున్నారు" అన్నారు.

ప్రస్తుత నిర్వచనాన్నిపట్టి భారతరాజ్యాంగం కొంచెం ఇటుమీదుగ సమాధానపరిస్థితి లేదా దానిని పోలివుండే స్థితికి వచ్చింది. ఏమంటే అంతకంత కఠినంగా విదేశ పెట్టుబడి దారులతో సహకరించే ఇడాబూర్జువావర్గం నాయకత్వాన అది కొనసాగించబడుతుంది.

నాలుగో మార్పు: కార్యక్రమం 86 వ పేరాలో చేశారు. భారతదేశంలో ఇంకా పన్నుమానాలలోవున్న పెట్టుబడిదారీ వ్యూహ భారతదేశం ఆ పేరాలో ఎందుకో వున్నట్లుంది వర్ణించారు. దానిని చూడవా వర్గం తుడిచివేయలేదనీ, బడిచివేసే అభిప్రాయమే వారికి లేదనీ అర్థమవుతుంది. వ్యూహాత్మకమైన ప్రధాన శత్రువు అని కొనసాగించబడుతుంది.

నాలుగో మార్పు: కార్యక్రమం 86 వ పేరాలో చేశారు. భారతదేశంలో ఇంకా పన్నుమానాలలోవున్న పెట్టుబడిదారీ వ్యూహ భారతదేశం ఆ పేరాలో ఎందుకో వున్నట్లుంది వర్ణించారు. దానిని చూడవా వర్గం తుడిచివేయలేదనీ, బడిచివేసే అభిప్రాయమే వారికి లేదనీ అర్థమవుతుంది. వ్యూహాత్మకమైన ప్రధాన శత్రువు అని కొనసాగించబడుతుంది.

ఇకపోతే ఒప్పుకోనే అంశాలు: 1947 భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొందినా జాతీయ ప్రజాతంత్ర విప్లవ కార్యక్రమాలు పూర్తి కాలేదు. అందువలన భారత దేశ విప్లవం జాతీయ ప్రజాతంత్ర దశలోనే వున్నదని రెండు కార్యక్రమాలు ఒప్పుకుంటున్నాయి. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నో వలిస్తు విప్లవ నినాదాన్ని ఇవ్వడం లేదు.

భారత దేశంలో రాష్ట్రీయ నిర్మాణాలు జరిపి ప్రజలను చేరిన పాలకపార్టీ యథార్థానికి పెట్టుబడిదారీ వర్గాన్నే నిర్మిస్తూంది. సామ్రాజ్య వాదాన్ని నెదిరిస్తున్నా లేదు వ్యూహాత్మక వ్యతిరేక విప్లవాన్ని పోగుచేయలేక అనిరెండు కార్యక్రమాలు చెప్పున్నాయి. గుత్త సంస్థల పెరుగుదల, గ్రామీణ ప్రాంతాలలో పెత్తందారు భూమిని కేంద్రీకరణహెచ్చుకూడడం, విదేశీపెట్టుబడి పెట్టుబడుల పెరుగుదల, ప్రజలలో దారిద్ర్యం ఆగాగే వుండడం, ఉత్పత్తి పెరుగుదల రేటు తక్కువగా వుండడం భారతదేశం పెట్టుబడిదారీ అభివృద్ధి ఎంధానువరిస్థితులలో కనిపించే తీరుతెన్నులన్నీ రెండు పార్టీల పత్రాలలోనూ ఒకే విధంగా వర్ణించబడినాయి.

జాతీయ బూర్జువా వర్గం జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేయలేదు దానిని పూర్తిచేయాలంటే ప్రస్తుత భారత ప్రభుత్వాన్ని విప్లవాత్మకంగా తొలగదోయాలి— అనే విషయంలో కూడా రెండికీ ఏకాభిప్రాయమే. అనిధంగా తొలగదోయ్యగలిగే శక్తులు వర్గము, యావత్ రైతాంగము, పెట్టి బూర్జువా జాతీయ వర్గాలేనని ఇరువురూ స్పష్టంగా చెప్పారు. విప్లవం విజయం పొందాక ఈ వర్గాలు అధికారాన్ని పంచుకొంటాయి.

విప్లవం విజయమందేక భారత జాతీయ పునరుజ్జీవనానికై నిర్వహించవలసిన కార్యక్రమాలు ఉభయులవీ స్థూలంగా సమానమే. ఆర్థిక విధానంగురించి. ప్రభుత్వ సంస్థాగత విదేశాంగ విధానం గురించిన విషయాలలో ఉభయులూ స్థూలంగా సమానాభిప్రాయం కలిగివున్నారు.

పార్టీలో రాజకీయ సిద్ధాంత విభేదాలు తీసికను తప్పనిసరి చేసేటంత తీవ్రంగానవి కమ్యూనిస్టుపార్టీ చెప్పడానికి ఇవేకారణాలు ఎత్తుగడలూ, వ్యూహమూ విషయమై విభేదాలుంటే చీలిపోవలసిందే నన్నాడు. కాని కమ్యూనిస్టులు రాజకీయ సిద్ధాంతంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు సమీకం అయిపోయారు. అనలు జరిగింది అది. ఆ చీలికను తప్పుపడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టులు వ్యక్తిదూషణలకు దిగడమేగా చీలిపోతేతప్ప భారతదేశంలోని కమ్యూనిస్టు పుర్యమానికి విప్లవాత్మకమయిన కార్యక్రమాన్ని తయారుచేయడం సాధ్యవాదని తమ పార్టీ కార్యకర్తలకు చెప్పి ముఖపిఠం వేశారు.

నరే ఇప్పుడు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తన కార్యక్రమాన్ని తయారు చేసింది. కిరాయానే అది కొన్ని అతి ప్రధాన విషయాలలో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో అతి సన్నిహితమయిన పోలికలు కలిగివుంది. ఆ పార్టీలన్నీ ప్రజాతంత్ర రెండు కార్యక్రమాలు సూచించే విధానాలు వాటి మధ్య సన్నని చేరువు పాయాలు చీలిక తప్పదేమో తరా. అనేక సమస్యలపై సంయుక్త కార్యక్రమం అవసరం కలిగిస్తేంతగా రాజకీయ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించవలసిన అనుభవమేగ రెండు పార్టీల సిద్ధాంతాలు ఒకటి కావు. ఇవన్నీ ఒకటిగా చేయడానికి ఎవరు ప్రయత్నించినను నిష్ఫలం చేయబోవచ్చు.

ఇకపోతే ఒప్పుకోనే అంశాలు: 1947 భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొందినా జాతీయ ప్రజాతంత్ర విప్లవ కార్యక్రమాలు పూర్తి కాలేదు. అందువలన భారత దేశ విప్లవం జాతీయ ప్రజాతంత్ర దశలోనే వున్నదని రెండు కార్యక్రమాలు ఒప్పుకుంటున్నాయి. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు విప్లవ నినాదాన్ని ఇవ్వడం లేదు.

భారత దేశంలో రాష్ట్రీయ నిర్మాణాలు జరిపి ప్రజలను చేరిన పాలకపార్టీ యథార్థానికి పెట్టుబడిదారీ వర్గాన్నే నిర్మిస్తూంది. సామ్రాజ్య వాదాన్ని నెదిరిస్తున్నా లేదు వ్యూహాత్మక వ్యతిరేక విప్లవాన్ని పోగుచేయలేక అనిరెండు కార్యక్రమాలు చెప్పున్నాయి. గుత్త సంస్థల పెరుగుదల, గ్రామీణ ప్రాంతాలలో పెత్తందారు భూమిని కేంద్రీకరణహెచ్చుకూడడం, విదేశీపెట్టుబడి పెట్టుబడుల పెరుగుదల, ప్రజలలో దారిద్ర్యం ఆగాగే వుండడం, ఉత్పత్తి పెరుగుదల రేటు తక్కువగా వుండడం భారతదేశం పెట్టుబడిదారీ అభివృద్ధి ఎంధానువరిస్థితులలో కనిపించే తీరుతెన్నులన్నీ రెండు పార్టీల పత్రాలలోనూ ఒకే విధంగా వర్ణించబడినాయి.

జాతీయ బూర్జువా వర్గం జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేయలేదు దానిని పూర్తిచేయాలంటే ప్రస్తుత భారత ప్రభుత్వాన్ని విప్లవాత్మకంగా తొలగదోయ్యాలి— అనే విషయంలో కూడా రెండికీ ఏకాభిప్రాయమే. అనిధంగా తొలగదోయ్యగలిగే శక్తులు వర్గము, యావత్ రైతాంగము, పెట్టి బూర్జువా జాతీయ వర్గాలేనని ఇరువురూ స్పష్టంగా చెప్పారు. విప్లవం విజయం పొందాక ఈ వర్గాలు అధికారాన్ని పంచుకొంటాయి.

విప్లవం విజయమందేక భారత జాతీయ పునరుజ్జీవనానికై నిర్వహించవలసిన కార్యక్రమాలు ఉభయులవీ స్థూలంగా సమానమే. ఆర్థిక విధానంగురించి. ప్రభుత్వ సంస్థాగత విదేశాంగ విధానం గురించిన విషయాలలో ఉభయులూ స్థూలంగా సమానాభిప్రాయం కలిగివున్నారు.

పార్టీలో రాజకీయ సిద్ధాంత విభేదాలు తీసికను తప్పనిసరి చేసేటంత తీవ్రంగానవి కమ్యూనిస్టుపార్టీ చెప్పడానికి ఇవేకారణాలు ఎత్తుగడలూ, వ్యూహమూ విషయమై విభేదాలుంటే చీలిపోవలసిందే నన్నాడు. కాని కమ్యూనిస్టులు రాజకీయ సిద్ధాంతంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు సమీకం అయిపోయారు. అనలు జరిగింది అది. ఆ చీలికను తప్పుపడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టులు వ్యక్తిదూషణలకు దిగడమేగా చీలిపోతేతప్ప భారతదేశంలోని కమ్యూనిస్టు పుర్యమానికి విప్లవాత్మకమయిన కార్యక్రమాన్ని తయారుచేయడం సాధ్యవాదని తమ పార్టీ కార్యకర్తలకు చెప్పి ముఖపిఠం వేశారు.

నరే ఇప్పుడు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తన కార్యక్రమాన్ని తయారు చేసింది. కిరాయానే అది కొన్ని అతి ప్రధాన విషయాలలో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో అతి సన్నిహితమయిన పోలికలు కలిగివుంది. ఆ పార్టీలన్నీ ప్రజాతంత్ర రెండు కార్యక్రమాలు సూచించే విధానాలు వాటి మధ్య సన్ని చేరువు పాయాలు చీలిక తప్పదేమో తరా. అనేక సమస్యలపై సంయుక్త కార్యక్రమం అవసరం కలిగిస్తేంతగా రాజకీయ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించవలసిన అనుభవమేగ రెండు పార్టీల సిద్ధాంతాలు ఒకటి కావు.

ఇవన్నీ ఒకటిగా చేయడానికి ఎవరు ప్రయత్నం చేస్తున్నా మిత్రమా!

నీ కోసం రానాలని
ఎన్నో సార్లు త్వరపడినాను
నిను చూడాలని ప్రయత్నం
చేస్తున్నా మిత్రమా!

నీ కోసం రానాలని
ఎన్నో సార్లు త్వరపడినాను
నిను చూస్తానని
వేయికళ్ళతో ఎదురుచూసాను.

ఓ మారు తయారగు నరికి
వేసుకొన్న చొక్కాజేబులోని
పైకం పని వాడి మందుకోసం
పలాయనం చిత్తగించింది.

ముళ్ళకంచెలాంటి సమస్యల పరిధినుండి
మళ్ళీ బయటపడ్డాను
అంతలోనే ఊపిరిపడ్డాను వాళ్ళు
నాకు మాత్రం ఆత్మసంతుష్టులు
ఇంకొకసారి ఇట్లాగే
అనుకున్నప్పుడు
మా ఇల్లాలు మూలుగు
మరీ సన్నగిల్లింది
మంచంమీద వుంటున్న
ఆమె కంచం నన్నోలా
పలకరించింది,
చురోపారి నిను చూడాలని
రెక్కలుకట్టు కొచ్చాను.
మూలకున్న చొక్కాను
ఉతికించి పంపమన్న
చెప్పులజత, రిపేరు
చేయించి, కారుతున్న
ఇంటిమీద కమ్మలు
వేయించి, గబగబా
అడుగుల తడబాటితో
స్టేషను చేరానో లేదో
అప్పటికే దాటిపోయింది బండి.
మొగ్గొక్కటేగాను, హుషారుగా
నడుంకట్టాను. నిన్నుచూడాలని
అంతలోనే నచ్చించారు వుత్తరం
ఆఫీసువాళ్ళు పంపిన వుత్తరం
'నష్టం రాసున్నదని
కంపెనీ కేసుం మాడాలని
జీతాలలో కోతలు వేశామని
ఇదియుకు తెలిపామని'
అదితెచ్చిన సమాచారం
అది తెచ్చిన గ్రహచారం.
నిన్నా నేడు ఎన్నో సమస్యలు
పిల్లలకు బళ్ళల్లో సీట్లులేవు
బజారులో బియ్యంలేవు
కిరసనాయిలు మాయమైంది.
కూరగాయలు కిలో
రూపాయిన్నర.
పాపాయి పాలలోకి
పంచదార కనుపించదు
పలానావస్తువు వున్నదన్న
మాట వినిపించదు.
అయితే ఇవి నా విశేషాలు
నీవు ఆశించిన నా విలాసాలు
అందుకే మళ్ళీ లేఖవ్రాస్తున్నా:
అయినా నినుచూడాలని
యత్నం చేస్తున్నా.

—శ్రీ పి. వి. ప్రకాశ్

శ్రీ మొహిత్ సేన్

విప్లవవాద జాలాన్ని గుర్తిస్తారు. కాని వారి రాజకీయ కార్యక్రమం అంతా ఏదో విధంగా ఎన్నికల బస్తాలు చేసుకొని విప్లవ రాష్ట్రాలలో ఏలాగో ఒకలాగు ప్రభుత్వాల నేర్పరచడానికే. అలాటి ప్రభుత్వాల నేర్పరచడంవేరూ. ప్రజలకు కొంత సహాయం ఇచ్చి, విప్లవోద్యమానికి వత్తాసు ఇవ్వగల ప్రభుత్వాల నేర్పరచాలంటే ఏమే పార్టీలతో ఏమే శక్తులతో చేరవలసిపుటుంతో వరిశీలన లేకపోవటం పొరపాటుగ జరిగిందేమోనని

ఈ మాట్లు తన్న శ్రీ బసవపున్నయ్య గారి సూపాయిదాపై మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వారి అధికార పత్రంలో స్వీకరించారు.

2

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమానికీ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమానికీ అనేక విషయాలలో సామ్యత ఉందనే విషయాన్ని మరం గమనించాలి. ఈ మూడు వినేసరికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలోని 'సవరైన విప్లవవాదం' ఉనికి పడవచ్చు. కాని అటువంటి సామ్యత ఆగాధమైన అంశం అనాలి. ఈ సామ్యతను గలిగివుండడం ఉభయులున్నవిషయాలు ప్రాంతీయ కుదురుబట్టినదర్శి పడవచ్చు. నాన్ సోషలిస్టుమీద ఇతరేతర ప్రజాతంత్ర పార్టీలతో హుకుమ్ పడ్డారో కలసి సంయుక్తంగా ప్రభుత్వాలు కార్యక్రమాలూ నిర్వహించవచ్చును వారి అనుభవంమీద రెండు పార్టీల సిద్ధాంతాలు ఒకటి కావు.

అమెరికా విశ్వవిద్యాలయాలపై మేధావుల తిరుగుబాటు

గత నాలుగేండ్లు నెలలో అమెరికాలో విద్యార్థులు ప్రొఫెసర్లలో తమ ప్రభుత్వ విధానాలపట్ల అసంతృప్తి ప్రకటించారు. అమెరికాలో ప్రభుత్వ రాజకీయ విధానాలన్నింటిపట్ల మేధావులు ఆందోళనకు ఈ వర్గం నేరు పాల్గొనడం ప్రత్యేక వ్యతిరేకత కనబడడం గమనించదగ్గది. ఈ ఉద్యమానికి నాయకులంటూ లేరు. దీనిలో కార్యక్రమమూ లేదు అయినా దీని ప్రభుత్వవర్గాలు సర్దుబాటుచేసే యత్నం దాటిపోయింది.

గత మార్చి నెలలో మిచిగాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన 'టీచ్-ఇన్' సమావేశంలో ఇది స్పష్టమయింది. ఈ 'టీచ్-ఇన్' సమావేశంలో రాజకీయ దర్శనం. వియత్నాంపై సాగుతోంది. రాత్రంతా నిద్రపోకుండా మారుగాని విద్యార్థులు ఆ సమావేశంలో అమెరికా ప్రభుత్వాన్ని విమర్శించారు. మిచిగాన్ టీచ్-ఇన్‌లో మూడు వేల మంది పాల్గొన్నారు. అక్కడనుండి అందుకొంది. వాషింగ్టన్, యేల్, హార్వర్డ్ మొదలయిన విశ్వవిద్యాలయాలలోనూ ఇదే పద్ధతిలో జరిగింది. ఆ ప్రభుత్వాలు ఆ పద్ధతిలో ఆలోచించారు. ఇదివరకు ఇలాంటి సమావేశాలు ఎప్పుడూ జరగలేదు. ఇప్పుడు ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగవచ్చునో తెలియదు. ఇప్పుడు ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగవచ్చునో తెలియదు. ఇప్పుడు ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగవచ్చునో తెలియదు.

'మరో మహాభారతం'

రచన: — 'జనమంచి'

మొదలైంది మరో మహా భారత యుద్ధం
ప్రస్తుతానికది సాహిత్యానికే పరిమితం

అతి రథులు మహారథులు కదన రంగంలో కురికారు
కురు పాండవులు కత్తులు దూశారు, కాకుంటే కలాలు
పాత పాళీలు కొత్త పాళీలు కదం తొక్కుతున్నాయ్
హాలా హలాన్ని కురిపిస్తాయ్ కాకుంటే అమృతాన్ని చిలికిస్తాయ్
మొదలైంది మరో మహా భారత యుద్ధం
ప్రస్తుతానికది సాహిత్యానికే పరిమితం

భిన్న సాంఘిక వ్యవస్థల మధ్య
భిన్న భిన్న ఆర్థిక సూత్రాల మధ్య
భిన్నాతి భిన్న రాజకీయ లక్ష్యాలమధ్య
విభిన్న నైతిక సిద్ధాంతాల మధ్య
మొదలైంది మరో మహాభారత యుద్ధం
ప్రస్తుతానికది సాహిత్యానికే పరిమితం

తిరోగమనానికి పురోగమనానికి ప్రతీపశక్తికి ప్రగతి శక్తికీ
మత మౌఢ్యానికి హేతుబుద్ధికీ మితవాదానికి అతివాదానికీ
స్వార్థ చింతనకి నిస్వార్థ సేవకీ నిరంకుశానికి ప్రజాతంత్రానికీ
పాతకీ కొత్తకీ గతానికీ గతికీ స్థితిలో యిలలో
మొదలైంది మరో మహా భారత యుద్ధం
ప్రస్తుతానికది సాహిత్యానికే పరిమితం

కాలం చెల్లిన మతోన్మాదాన్ని వెలికి తీశారు పరాన్న భోక్తలు
నడుం జారిన జాత్యహంకారాన్ని పెంచి పోషించారు ప్రజా భక్షకులు
విభిన్న వర్గాల వ్యక్తులమధ్య వ్యత్యాసం హెచ్చింప చూచారు
వివిధ జాతుల మతాల మధ్య సహజీవనం చట్టుబండలు చేసారు
చరిత్ర చాటి చెప్పే సగ్నసత్యం విస్మరించారు
మరో మహా భారత యుద్ధానికి సిద్ధపడ్డారు

స్వార్థం చిత్తుజల్లి అసహనం పండించారు
ద్వేషం కక్షిచేసి అశాంతి పంపిణీ చేశారు
జాతి జీవనాడిలో ప్రలోభం ప్రవహించింది
మెదడు మొద్దుబారి ఉన్మాదం ప్రవచించింది
భూ సభోంతరాలు దద్దరిల్లాయ్ సమాధులనుండే శ్రాపులు లేచాయ్
భుగభుగలాడుచు పొగలు భగభగమంటూ మంటలు వీచాయ్

తాడిత పీడిత కార్మిక కర్షక శ్రామిక ప్రజానీకమంతా
అభాగ్యులంతా అనాథలంతా అసంతృప్తులంతా అశాంతులంతా
స్త్రీ పురుషులంతా పిన్న పెద్దలంతా తరతమ భేదంలేక నిరసించారు
సహించలేక భరించలేక సమైక్యమై స్వీయరక్షణకు సిద్ధపడ్డారు.
చరిత్ర చాటిచెప్పే సగ్నసత్యం గుర్తించారు
మరో మహాభారత యుద్ధానికి నడుం బిగించారు

మళ్ళీ మొదలైంది మరో మహాభారత యుద్ధం
ముఖాముఖీ బాహాబాహీ...

మంత్ర తంత్రాలెదుట సోషలిజం మటుమాయం కావడమా
శాస్త్రీయ విజ్ఞానం ఎదుట భేషజం భస్మీపటలం కావడమా
అబోయిదో అబోయిబో తాడోపేడో చావోరేవో
తేలిపోయే తరుణం వచ్చేసిందీ విచ్చేసిందీ
ధారంతో...యీ రండి పడుగు పడుగున రండి
వచ్చి చూసి నేర్చుకోండి గుణపాఠం...

కనబడలేదా భూత భవిష్యత్తుల సంగ్రామం
వినబడలేదా విప్లవధర్మ శంఖారావం...
కదం కలుపుతూ సదం పాడుతూ కదలండీ
నీతి నిజాయితీ ప్రజలో కలియండీ

మళ్ళీ మొదలైంది మరోమహాభారత యుద్ధం
ప్రస్తుతానికది సాహిత్యానికే పరిమితం కాదని
గమనించాం యితర రంగాలకు విస్తరించిందని
గుర్తించాం ప్రపంచ ప్రజలందరికీ వ్యాపించిందని
విశ్వవిస్తాం అంతిమ విజయం న్యాయానిదేనని
తరతరాల నుండి విరామమెరుగక సాగేసమరం
మరో మహాభారతం నిర్మిస్తుందీ శాంతి సౌభ్యాలు సృష్టిస్తుందీ...

—, సమాప్తం ,—

"దిగంబర కవులు"

[శివ పేజీ తరువాయి]

వాడికో 'శాంతిదాల' ప్రేమ రావడో వార్తలు వేదంలా దడుపుతూంటే చెవి కోసుకొని వినాలని వుంది" అని అన్నాడిస్తాడు. మనలోఎంత మందికుంది ఈ లా ఉమరి.

"రావడికం గులాబీల రక్తం నులిమే నులిమీ. ఖద్దరు కంపు దేహంపు పులిమీ పులిమీ: గద్దెలపైని ప్రసంగాల్లో గడబాటి గుణాలను" లోలోన కప్పేస్తూ లోకానికి గంటలు కిపేసున్న ప్రతు వులను, "మాత్సర్యం. మోసాలకు పిన్నిదులను" దుయ్యబట్టి చూస్తారవద్దాను, జ్వాలాముఖి తన అపలోకనలో

పాద్దవరత్నపు వేళ్ళ రతిలో
ఆనందపరబ్రహ్మ స్వరూపాన్ని చూస్తూ
అసలు కర్తవ్యాన్ని వదిలేస్తున్నాం
ఉద్దానపు తిమిరం సమిలేస్తున్నాం.
నంకుచిత తత్వాన్ని మనమంతా
సంప్రదాయబద్ధం చేసేసుకున్నాం
కాబట్టి మనకింక అర్థంకానిది
"సర్వమానవ కల్యాణం"

ఈచురకలు చాలవా?

దిగంబరత్వం అంటే?

దిగంబరత్వం అంటే బట్టలిప్పి అలా చూపి నడిరోడ్డా గంతులెయ్యడం కాదనీ. ఏదారంతో వలువల్ని వరిచేయడం అంటున్నా కాదనీ మనకిలో అడ్డుగున బురదగుంట్లోనిపున్న మనిషిని లేవదియ్యడం. ఎముకల రొదుల్తో ధ్వనించే స్వచ్ఛమైన గీతాల్ని ప్రతిధ్వనిం...దడం...చక్కటి చిరునవ్వుల్ని మొలిపి చిరు నిజాన్ని నిజంగా నగ్నంగా చెప్పడ " అని వివరిస్తూ "ఎదిగి చేతికందిన కొడుకు యముడి పరమైతే తల్లడిలే ఓదవతలని గుర్తుకోకంలా నూటిగా నగ్నంగా చెప్పడమే సత్యాలు... అహంకారులకి. అహంభావులు, ఎదారి గారడీలో పరమార్థం చూసే ఎజిలకి అర్థం గాకపోయినా నూటిగా చెప్పారు. భైరవయ్య. దిగం బరిలో.

"నీవూ నేనూ బోటుతో పోటీకి నిల్చిం చుకున్న గూడు అదే చూడు. పుల్లమీదిపుల్ల. పైనుంది చూసే కవిపిస్తుంది కల. నిగ్గెం దుకు లేకోకు రాజకీయాలే

...చైతన్యాగ్ని జ్వాలా ముఖులపై చితి పేర్చుకుందాం రండి అని ఆహ్వానిస్తాడు చెర బండి రాజు "చితి పేర్చుకుందాం" లో. "అధికారాన్ని బొరోపనటినవాడాన్నా నా. గురిపెముందు ప్రజాతంత్ర నిధిచిన శవాన్ని చూశావా? మనస్సు మమతల రాగా లలో ఒయాసిస్సు కన్నీళ్ళతో నిండందని తెలిసిందా?" అని అంటూ జానెడు పొట్టకు హుడుదొరకని. నగ్నత్వాన్ని కప్పివేయడానికి మూరెడు బట్టలేని స్వతంత్ర భారతదేశ మానపు అవశేషాలను కండ్లకు గట్టినట్లు చిత్రిం చాడు వివిలేశ్వర 'ఎప్పుడు ఏడ్వలేనే' అనే పంక్తిలో

'బంగి నిజం, ఒక్కక్షణంనిజం.నానంగుం బట్టల ముసుగుకి వెనుక నిగనో కుమిలి కుమిలి చేస్తే నేనునిజం...నానిలకదనిజంనానిత్యాసం నిజం నేను నిజం ఇన్ని నిజాల వెనక ఉసిరి గట్టుపై నిలబడి పరుగులే నవ్వుతున్నాం.

ఆకలి నా నీగ్రో చెలి"అంటూ అన్నార్తుల ఆక్రందనను 'నగ్నముని' 'దిగంబరనృత్యం' అన్న పంక్తిలో వినిపిస్తాడు.

అకారణంగా వికారంగా వాంతి చేసుకునే వీడుకు...నగరం మూపుమీద నాట్యమిస్తే నెరల నిర్గమాం. కోడిపుంజా కొట్టాలకు, సిమెంటు కాంక్రీటాసుడు ప్లైబ్లో పోయ్యుల కింద ఆగా జనాలు. జైళ్ళలోబంధాన్ని కప్పుకొన్న అమా యకులు: నీదత్వం. ఆరాత్వం. పవిత్రం ప్రవ హించే నెమురాదువలో అన్నీ ప్రతి పరిస్తాయి నగ్నముని 'హాహం'లో. ఏంచేశావు.ప్రతిముదగా ఏం కనాలో బహిరంగపర్చో ఇంత జరిగిన ఎట్లా నిద్ర పోగలుగుతావ్.

నిర్మల నక్షత్రంకింద: నగరం మూపు మీద వాపుమీద అసహ్యంగా నిలబడ్డ నిస్సహాయంగా అ ళా వా ట లే. వీరిక్తి ఆ నిగ్రహోన్నతుడు అంటాడు.

"నట సామ్రాట్ నువ్వెవరో నాకు తెలుసు నీ జాతకం నాకు తెలుసు నీ...ట్లో నీ ఇట్లో సిరలెన్నో అర లెన్నో మడలెన్నో నాకు తెలుసు"...

నీ పాతచిలువ పట్టింది రోయకో నిజం లాగ. ధ్వజంలాగ నిటారుగాలే. భయం వీక్ష నగ్నంగా బజారోకి – రా.." అంటూ కుళ్ళి కంపు కొడుతున్న నేటి కృతిమ నాగరిక నడుబ్బి దుజు దరిని. నిలదీస్తాడు. మహాశ్వేత్త నట సామ్రాట్ అనే బుడికలో:

ఇలా చెప్పుకుపోతే మొత్తం కావ్యాన్ని మక్కికి మక్కి ఉట కిందవలసి వస్తుంది.

"మహాన్ వేదం వల్లెవేస్తూ శతాబ్దాన్ని నెమరేస్తుంటే ఉన్మాదులై ఉన్మాద బంధమేద కూర్చోలేక...వందికొక్కుల వరాన్న తుక్కుల వందన ఆకాశం పరచుకున్న వందనగోడల కింద వెలగ దీపాల తాపాలుకొయ్యుల్లోతాపాలు కాగా ఉన్నవించిన నీవు దిగంబర కవుల.

"క్రీస్తు కాముకుల నియంతల అహంకార పౌర్ణన్య బాహువుల దూత్రకుణలో దేశదేశాల సుఖవ్యాధి పుడత్రో చీక పుడుగులు నిండిన మేడి వండ్లతో భూమి వెలయాల్లై. పవ తమై త్రష్టమై పుప్పు గబ్బు కొడుతున్నప్పుడు నేటి కృతిమ నమాజ. మనుగుడను కలిగివేస్తే నిజాన్ని బట్టబయలు చేయడానికి "అవధాన కత్తి అంచుల మీద నిజంలా. మిస్సంటుకున్న జ్వాలల కొసలపై పోలా" నిలుచొని "మధ్రపాలం మీకి నేత్రంలా' 'చిక్కటి ఇసుల ఉపుపు వెనుక దాగిన రోగపు అందాల నేత్రాన్ని చూడడానికి.....

మా నిషాన కోసంలోనుంచి.వేదనావల్మీకం లోంచి ఉద్భవించిన దిగంబర కవుల వీరు.

"వసుధైక కుటుంబాన్ని మరిచిపుపుకుంటూ మిగిసేసిన ఎల్లప్పు ఉంటిని తిగిలగేసా వైశ్యాం పుడుతున్న నావపాలి ఎల్లప్పు దివత్తె పెరిగిందంటూ నేటి 20 శతాబ్దపు అమ్మవార్లను నడిబజారున నిలిపి దురువేసిన ఈ కవులను కేవలం ఏదో నిరాశో విశ్వం భిన్న 'యుగ్రేసు.గ్మెర్.లంగోను నిరాశా వాదులోను పోల్చడం భావ్యంగాదు వీరు నిస్సహాయంగా అ ళా వా ట లే. వీరిక్తి ఆ నిగ్రహోన్నతుడు అంటాడు.

"నట సామ్రాట్ నువ్వెవరో నాకు తెలుసు నీ జాతకం నాకు తెలుసు నీ...ట్లో నీ ఇట్లో సిరలెన్నో అర లెన్నో మడలెన్నో నాకు తెలుసు"...

నీ పాతచిలువ పట్టింది రోయకో నిజం లాగ. ధ్వజంలాగ నిటారుగాలే. భయం వీక్ష నగ్నంగా బజారోకి – రా.." అంటూ కుళ్ళి కంపు కొడుతున్న నేటి కృతిమ నాగరిక నడుబ్బి దుజు దరిని. నిలదీస్తాడు. మహాశ్వేత్త నట సామ్రాట్ అనే బుడికలో:

ఇలా చెప్పుకుపోతే మొత్తం కావ్యాన్ని మక్కికి మక్కి ఉట కిందవలసి వస్తుంది.

"మహాన్ వేదం వల్లెవేస్తూ శతాబ్దాన్ని నెమరేస్తుంటే ఉన్మాదులై ఉన్మాద బంధమేద కూర్చోలేక...వందికొక్కుల వరాన్న తుక్కుల వందన ఆకాశం పరచుకున్న వందనగోడల కింద వెలగ దీపాల తాపాలుకొయ్యుల్లోతాపాలు కాగా ఉన్నవించిన నీవు దిగంబర కవుల.

"క్రీస్తు కాముకుల నియంతల అహంకార పౌర్ణన్య బాహువుల దూత్రకుణలో దేశదేశాల సుఖవ్యాధి పుడత్రో చీక పుడుగులు నిండిన మేడి వండ్లతో భూమి వెలయాల్లై. పవ తమై త్రష్టమై పుప్పు గబ్బు కొడుతున్నప్పుడు నేటి కృతిమ నమాజ. మనుగుడను కలిగివేస్తే నిజాన్ని బట్టబయలు చేయడానికి "అవధాన కత్తి అంచుల మీద నిజంలా. మిస్సంటుకున్న జ్వాలల కొసలపై పోలా" నిలుచొని "మధ్రపాలం మీకి నేత్రంలా' 'చిక్కటి ఇసుల ఉపుపు వెనుక దాగిన రోగపు అందాల నేత్రాన్ని చూడడానికి.....

మా నిషాన కోసంలోనుంచి.వేదనావల్మీకం లోంచి ఉద్భవించిన దిగంబర కవుల వీరు.

